

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## చిత్తూరు తిరుపతి























## హంస, శుక వాహనాలపై శ్రీకాళహస్తీశ్వరుడు, అమ్మవారు విహారం..



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శనివారం నాల్గవ తిరునాళ్ళు నాగరాత్రి వైభవంగా జరిగింది. పూర్వం క్షీరసాగర మథనం సమయంలో వాసుకిని కవ్వంగా చేసుకోని దేవతలు క్షీరసాగర మథనం చేసినప్పుడు వాసుకీ నుంచి వచ్చిన హాలాహలాన్ని మహాదేవుడు స్వీకరించారు.


5 లో


## చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో శ్రీ కల్యాణ వేంకన్న

**చంద్రగిరి, మేజర్ న్యూస్** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు.




5 లో






| | | | |
|---|---|---|---|
| 15-2-2026 ఆదివారం | ఉదయం | మహాశివరాత్రి ప్రత్యేక అభిషేకము | శ్రీ యం. బి. సుబ్బరామప్ప నాయుడువారు, (మాజీ జమిందారు), బంగారుపాళ్యం. |
| | రాత్రి 12.00 గం॥లకు | లింగోద్భవ అభిషేకము, వృషభ వాహనము | |
| 16-2-2026 సోమవారం | ఉదయం | కైలాసగిరి రావణబ్రహ్మ వాహనము | శ్రీమతి సుధారాణి & శ్రీ యస్. వెంకట్ రెడ్డి బెంగుళూరు. |
| | రాత్రి | శేష వాహనము | శ్రీమతి కె. గాయత్రి గోపాల్ బెంగుళూరు. |
| 17-2-2026 మంగళవారం | ఉదయం | గజ వాహనము, అభిషేకము | [illegible] |
| | రాత్రి | కామధేను వాహనము | శ్రీ కె.ప్రకాష్ & శ్రీమతి కె. సరస్వతి, మొగిలి వెంకటగిరి మరియు మొగిలి, పరిసర గ్రామస్థులు |
| 18-2-2026 బుధవారం | ఉదయం 6.00గం॥ | అభిషేకము | శ్రీమతి వి. సావిత్రమ్మ & శ్రీ వి. లోకనాథరెడ్డి న్యాయవాది, చిత్తూరు. |
| | సా॥ 5.00 గం॥ | కల్యాణోత్సవము, | |
| | రాత్రి | అశ్వ వాహనము | |
| | ఉదయం 9.00గం॥ | అభిషేకము బృంగి వాహనము | [illegible] |
| 19-2-2026 గురువారం | ఉదయాత్పూర్వం | తోపు ఉత్సవము | శ్రీ మొగిలీశ్వరస్వామి దేవస్థానము |
| | ఉదయం | అభిషేకము | [illegible] |
| | సా॥ 6.00 గం॥లకు | బ్రహ్మ రథోత్సవము | |
| 20-2-2026 శుక్రవారం | రాత్రి | పుష్ప పల్లకిసేవ | శ్రీమతి మమత & శ్రీ ఆర్.యం. ఈశ్వరనాయుడు, [illegible] |
| 21-2-2026 శనివారం | ఉదయం | అభిషేకము , సూర్యప్రభ వాహనము | [illegible] K.N.N. Food Products, [illegible] |
| | సాయంత్రం | వసంతోత్సవము, త్రిశూలస్నానము, ధ్వజావరోహణము | శ్రీ మొగిలీశ్వరస్వామి దేవస్థానము |
| | రాత్రి | అభిషేకము , చంద్రప్రభ వాహనము | శ్రీ వి. ప్రదీప్ కుమార్ & శ్రీమతి వి.రమ్య [illegible] |
| | | శయనోత్సవము | బ్రాహ్మణసంఘము,పురోహితులు, అర్చకులు, మొగిలి |
| 22-2-2026 ఆదివారం | సాయంత్రం | అభిషేకము తెప్పోత్సవము | శ్రీమతి లేఖ & శ్రీ డి. మాధవనాయుడు, యస్.పి.సి. నాయుడు కాలనీ, బంగారుపాళ్యం. |







## ఎర్రచందనం ముద్దాయిలు ఇద్దరిపై పీడీ యాక్ట్

- ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్


2 లో..


## సిద్దేశ్వరస్వామి సేవలో చెవిరెడ్డి దంపతులు



### సిద్ధేశ్వర స్వామికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పణ


7 లో..


**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏటా మహా శివరాత్రికి తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి తలకోన శ్రీ సిద్ధేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ.

## విద్యుత్ దీపాలంకారంలో వాకాడు కామాక్షి దేవి సమేత నాగేశ్వర స్వామి దేవాలయం



**వాకాడు, మేజర్‌న్యూస్** మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా శనివారం శ్రీ కామాక్షి దేవి సమేత నాగేశ్వర స్వామి దేవాలయం లో విద్యుత్ దీపా అలంకారంలో ముస్తాబు అయింది. ఆలయంలోని ప్రత్యేక ఏర్పాట్లను టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, యల్లశేటి శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ భార్గవ్, రామలింగారెడ్డి, శ్రీ ఆదిత్య ఎలైట్ వ్యాపారవేత సంగీత మహేష్, పలువురు నాయకులు పరిశీలిస్తున్నారు, ఆదివారం ఉదయం నుండి జరిగే కార్యక్రమాల్లో ఆలయంలోని ప్రత్యేక దైవ దర్శనానికి భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు, పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు, భక్తులకు భోజన వసతి కల్పిస్తున్నామని నాయకులు తెలిపారు.

## ముస్తాబు అయిన శివాలయాలు

**వాకాడు, మేజర్ న్యూస్** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని శివాలయాలు ముస్తాబు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. వాకాడులో వున్నా శ్రీ కామాక్షి దేవి సమేత నాగేశ్వర స్వామి దేవాలయం ఏర్పాట్లను టిడిపి నాయకులు సన్నా విజయ్ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, శివరామిరెడ్డి, రామలింగారెడ్డి, ఆదిత్య కన్స్ట్రక్షన్స్ ఎలైట్ వ్యాపారవేత సంగీతం ఉమా మహేష్ తదితరులు పరిశీలించారు, అదేవిధంగా మండలంలోని పంత్రంగం గ్రామంలోని కామాక్షి సమేత శ్రీ పాండురంగేశ్వర స్వామి ఆలయం లో టిడిపి కన్వీనర్, ఆలయ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో, జువ్వి నట్టు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి చంద్ర రెడ్డి పర్యవేక్షణలో, తూపిలి శివాలయంలో సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి, పరివేక్షణలో, తిరుమూరు శివాలయంలో కృష్ణారెడ్డి పర్యవేక్షణలో, నెల్లిపూడి శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి అని ఆలయ కమిటీ తెలిపారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండండి:ఎస్ఐ నాగరాజు



**చిట్టమూరు మేజర్ న్యూస్** అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిట్టమూరు ఎస్ఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.గూడూరు డివిజన్, చిల్లకూరు మండల పరిధిలో గత రెండు రోజులుగా బంగారం కోసం ఒక టీచరు,వృద్ధుడిపై దాడి చేసి,గాయపరిచిన ఘటనల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తత పాటించాలన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించినా, అనుమానం వచ్చినా వివరాలను పోలీసులకు తెలియజేయాలన్నారు.అవాంఛనీయ సంఘటనలు, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి, పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఘనంగా తానంకి నానాజి జన్మదిన వేడుకలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** తెలుగేశం నాయకులు పెంచలకోన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ జన్మదినవేడుకలను గనగంఅ నిర్వహించారు. శనివారం ఉదయం చిల్లకూరులోని పార్టీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభి రామిరెడ్డి, చిల్లకూరు పి.ఏ.సి.ఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ కొండా రామచంద్ర రెడ్డి, బిసి నాయకులు దాసరి రాంప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిల్లకూరు గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహస్ర దీపాలంకరణలో తిరుమలగిరిరాయునకు శోభా రాజు సంకీర్తన సేవ



**తిరుమల, మేజర్ న్యూస్:** "సహస్ర దీపాలంకరణ" సేవా కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు వారి శిష్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సంకీర్తనా కైంకర్యం చేశారు. తొలుతగా "అన్నమ గాయత్రి" మంత్రంతో ప్రారంభి "సర్వం విష్ణు మయంబను" "తిరుమలగిరి రాయా" రెండు అన్నమయ్య కీర్తనలను వారి శిష్యులు వాసంతి, సాయి గాయిత్రి తేజస్విని కలిసి ఆలపించారు.కార్యక్రమానికి వాయిద్య సహకారం కీబోర్డ్ కళ్యాణ్, తబలా మంజూ అందించారు. ఆలయ వెద పండితుల ఆశిర్వచనంతో డాక్టర్ శోభారాజుకి స్వామి వారికి ఇచ్చిన హారతి తీర్ధ ప్రసాదాలు అంద జేశారు.

# భారతదేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య

- క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు
- జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** దామోదర సంజీవయ్య క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు రాజకీయరంగంలో తనదైన ముద్ర వేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు పేర్కొన్నారు.శనివారం దామోదర సంజీవయ్య 105 వ జయంతి కార్యక్రమంలో భాగంగా జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ నరసింహులు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జేసి దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.సదాశివం, సుప్రీం కోర్టు అడ్వకేట్ నాగపట్ల రాజా గోపాలు, ఎస్ వి యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ నుండి పరమశివం, ఎస్ సి అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలోప్రాణ త్యాగం చేసిన వీర జవానులకు జోహర్లు:పి.ఆర్.టి.యు



**యాదమరి, మేజర్ న్యూస్:** 2019 ఫిబ్రవరి14తేదిన దేశం కోసం ఉగ్రవాదుల దాడిలో ప్రాణ త్యాగం చేసిన40 మంది సైనికులకు,జ్యోతులు వెలిగింది జోహర్లు అర్పించిన పి.అర్.టి.యు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి, చిత్తూరు జిల్లా మహిళ ఉపాద్యక్షులు జె.హిమబిందు, మహిళ కార్యదర్శి అఖిలాండేశ్వరి, వరిగ పల్లె ప్రాధమిక పాఠశాల విద్యార్దులతో క్యాడిల్ వెలిగించి, అమర జవాన్లులకు జోహర్లు ,జోహర్లు అంటు వారికి శాంతి ప్రార్ధనలు చేసారు.హిమబిందు మాట్లాడుతూ ఈరోజు మనం అందరం కుంటుంబ సభ్యులతో,అత్మీయులతో హయిగా, ఆనందంగా ఉన్నాం అంటే సైనికులు తన కుంటుబం నకు దూరంగాఉంటూ ప్రాణలు సైతం లెక్క చేయక దేశ భద్రతా కోసం,భారతమాత ను నిరంతరం కంటికి రెప్పలాగా చూసుకొంటున్నారు. ఇలాంటి ముద్దు బిడ్డలను ఈనేల ఎన్నటికి మరువదు అని ఆమె అన్నారు. అనంతరం కనకాచారి మాట్లాడుతూ విద్యార్దులకు చిన్నతనం నుంచే దేశభక్తి కలిగి మాతృ దేశానికి సేవ చేసే అదృష్టం రావాలి అని పిలుపు నిచ్చారు.మాతృదేశం నకు జీవిత కాలం ఋణపడి ఉన్నాం అని ఆయన అన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్** చెన్నూరు జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ నిర్వహించారు. శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుడు శనగ మౌళి కుమారుడు శనగ లోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధినేత ఆత్మకూరు సురేష్ మరియు సంస్థ సభ్యులు ఎన్నో సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు ఇలాంటి విద్యా సామగ్రి అందిస్తూ సహకరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే రాణించే స్థాయికి చేరుకోగలరని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుకుంటేనే తమ లక్ష్యాలను చేరుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆత్మకూరు సురేష్, ఉపాధ్యక్షుడు బూదురు. గోపి,ఆత్మకూరు నిరంజన్, హరీ, వినయ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మై టిడిపి యాప్ ఆవిష్కరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు వెదురు కుప్పం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి అధ్యక్షతన మై టిడిపి యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ మై టిడిపి యాప్ స్టేట్ టూ బూత్ ప్రతి సమాచారం లీడర్ టు కేడర్ క్షణాల్లో అందిస్తుందన్నారు. ప్రతి యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు మై టిడిపి యాప్ ను గ్రామాల్లో టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు మధు, మండల టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి విక్రమ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, ఢిల్లీ రెడ్డి పాల్గొన్నారు.



## లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని తిక్కవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో గార గోపి(40) దుర్మరణం చెందారు. శనివారం తిక్కవరం ఎగువ హరిజనవాడ గ్రామానికి చెందిన గార గోపి గూడూరుకు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా వరగలి వైపు వెళుతున్న టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గోపి అక్కడకక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న చిల్లకూరు పోలీసులు అక్కడకు చేరుకున్నా మృతుని బందువుల ఆందోళనతో సాయంత్రం వరకు ఆందోళన నెలకొంది. ఎట్టకేలకు సాయంత్రం మృతుని బందువులు, లారీ యజమానులతో చర్చించిన నాయకులు మృత దేహాన్ని పంచనామ కోసం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు.

## శివాలయాలలో పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి..

### డిఎస్పి బేతపూడి ప్రసాద్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయ లకు విచ్చేసే భక్తులు రద్దీ దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వాహకులు ప్రతిష్ట భద్రత ఏర్పాట్లను చేయాలని డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్ సూచించారు శనివారం రామచంద్రాపురం మండలంలోని భవాని శంకరాలయ, జన్మస్థల శివాలయం శ్రీ బ్రహ్మర్షి సద్గురు ఆశ్రమం, అనుప్పల్లి పంచాయతీలో గల జన్మస్థల శివాలయం, బొప్పరాజు పల్లి గ్రామంలో వెలసిన జలకన్టేశ్వరాలయం ఆలయాలలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు ఆలయ నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు అందజేశారు అదేవిధంగా ఆలయానికి వచ్చిన భక్తులకు క్యూలైన్లను ఏర్పాటు పార్కింగ్ ప్రదేశాలు విధిగా ఏర్పాట్లు చేయాలన్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన తెలిపారు.



# బంగారం కోసం వ్యక్తి దారుణ హత్య

**చిల్లకూరు, మేజర్‌న్యూస్**
మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి గ్రామంలో బంగారం కోసం దారుణ హత్య సంచలనం రేపింది. నెలబల్లి రెట్టపల్లి గ్రామానికి చెందిన ఏడెం రమణారెడ్డి (84) ప్రతి రోజు గేదెలు మేపుకునేందుకు వెళుతుంటారు. శుక్రవారం కూడ అలానే గేదెలు తోలుకుని వెళ్లిన రమణారెడ్డి సాయంత్రం తిరిగి రాకపోవడంతో రాత్రంతా వెతికన కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం గ్రామానికి చెందిన గిరిజనులు చెరువులో వేటకు వెళ్లగా మృత దేహాన్ని గుర్తించి సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు వెళ్లిన కుటుంబ సభ్యులు మృత దేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సంఘటనపై దర్యాప్తు నిర్వహించి అనుమానాస్పద రీతిలో వ్యవహరించిన అదే గ్రామానికి చెందిన ఒక యువకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసుల సమాచారం అందుకున్న జిల్లా అదనపు ఎస్పి సౌజన్య చిల్లకూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆమె దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితుడిని పట్టుకోవాలని సూచించారు. సిఐ శేఖర్‌బాబు, ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మెడికల్ మాఫియాను అరికట్టాలని వామపక్షాల ధర్నా

**గూడూరు, మేజర్‌న్యూస్** రాష్ట్రంలో పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శనివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె నారాయణ తదిత ్రులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అసమర్థ పాలనతో వైద్య ఆరోగ్యశాఖ పూర్తిగా నిర్వీర్యమై పోతోందన్నారు. మెడికల్ మాఫి యాపై నకిలీ మందుల దందాలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆందోళనలు ఉధృతం చేస్తామని అవసరమైన నేపథ్యంలో ప్రత్యక్ష పోరాటాలకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, ఆటో యూనియన్, ప్రజా నాట్యమండలి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ ఎఫ్ నాయకులు గోపాలయ్య, క్రాంతి కుమార్, చల్లా వెంకటేశ్వర్లు, సయ్యద్ రిజ్వాన్, వెంకటేశ్వర్లు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






## ఏరూరులో సీనియర్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్** మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో మండల స్థాయి సీనియర్ క్రికెట్ పోటీలను రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ రాజనేని శ్రీనివాసులు నాయుడు ప్రారంభించారు. శనివారం ఉదయం సీనియర్ క్రికెట్ అసోసియేషన్ 17వ వార్షికోత్సవ సందర్భంగా ఏరూరు శివగణేష్ క్రీడామైదానంలో అట్టహసంగా క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో-ఫౌండర్ శిరీష, చింతవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శివసుబ్రహ్మన్యం, ఆర్గనైజెర్స్ చేవూరు నాగరాజు, మధు, మోహన్, రఘు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్చకుల నియామకం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయితీ బలసల గుంట గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అర్చకులను నియమించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అర్చకులు ఎం మునిరత్నంను నియమించడం జరిగిందన్నారు. ఈ గుడి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నందున ఆలయ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, దాము, సంతోష్ అర్చకునికి శుభాకాంక్షలు తెలిపారు.



## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడ పల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలను నిర్వహించారు..స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం పూజలు చేశారు.భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్య నిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించు కున్నారు. కార్య నిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఓం సిద్ధేశ్వరాయ నమః: ఓం నమః శివాయ:
దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ తలకోన సిద్ధేశ్వరస్వామి దేవస్థానం
నెరబైలు గ్రామము, ఎర్రావారిపాళెం మండలం, తిరుపతి జిల్లా -517194
మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానము



12.02.2026 నుండి 16.02.2026 వరకు
(ఐదు రోజులపాటు)
సాధారణ దర్శనములు మాత్రమే కలదు
అన్ని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు రద్దుచేయడమైనది.
నిత్యాన్నదానమునకు విరాళములు ఇచ్చు దాతలకు 80జి క్రింద ఆదాయపు పన్ను మినహాయింపు కలదు.
భక్తులందరూ స్వామి వారిని దర్శించి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి.
గౌ॥ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాద గారు, పార్లమెంట్ సభ్యులు, చిత్తూరు
గౌ॥ శ్రీ పులివర్తి నాని గారు, శాసనసభ్యులు, చంద్రగిరి.
ధర్మకర్త & కమిటీ సభ్యులు: శ్రీ జె.సోమనాథ్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్
శ్రీ జి.రాజన్న, శ్రీ జి.గురుప్రసాద్, శ్రీ కె.చలపతి
శ్రీ పి.శివకుమార్, శ్రీ యల్.గుర్రప్పనాయుడు, శ్రీ యం.శ్రీనాథ్
శ్రీ యన్.చంద్ర, శ్రీ యస్.రమేష్
గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు & సిబ్బంది
శ్రీ ఆర్.దేవేంద్ర, సర్పంచ్ | శ్రీ టి.సుధాకరరెడ్డి, ఎంపిటిసి
శ్రీ కె.రామచంద్ర మోహన్ గారు, కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్.
శ్రీయస్.యస్.చంద్రశేఖర్ ఆజాద్ గారు, ప్రాంతీయ సంయుక్త కమీషనర్(FAC), దేవాదాయ ధర్మాదాయ శాఖ, మల్టీజోన్-II,తిరుపతి
శ్రీ పి.గురుప్రసాద్ గారు, ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కర్నూలు
శ్రీ పి.రామకృష్ణారెడ్డి గారు, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారి, తిరుపతి జిల్లా
ఇట్లు... సి.రవీంద్రరాజు, కార్యనిర్వహణాధికారి,
ఆలయ అర్చకులు, సిబ్బంది & గ్రామ ప్రజలు

# దామోదరం సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి

**- జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** దామోదరం సంజీవయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య 105 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, డిఆర్ఓ మోహన్ కుమార్, ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నం యుగంధర్, తదితరులు పాల్గొని, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశం గర్వించ తగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్యని ఆయన చరిత్ర విన్న తర్వాత ఆయన ఎంతో కష్ట పడి మారుమూల ప్రాంతం నుండి ఉన్న స్థాయికి ఎదిగారని తెలిపారు. దామోదరం సంజీవయ్య 14 ఫ్రిబ్రవరి 1921-7-మే 1972 ఒక భారతీయ రాజకీయ నాయకుడు అతను 11 జనవరి 1960 నుండి 12 మార్చి 1967 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి గా పనిచేసిన సందర్భంగా ఎస్ సి,ఎస్టీ ,బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి అనేక కార్యక్రమాలు ఆములుచేయడం జరిగిందని, సంజీవయ్య భారతదేశ్



రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి కావడం గొప్ప విషయమన్నారు. ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ వితంతులు వృద్ధుల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం బాధ్యత వహించాలనే ఉద్దేశంతో దేశంలో తొలిసారిగా పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టిన నేత సంజీవయ్య నని తెలిపారు. ఈ విధానం తరువాత అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ సోషియల్ వెల్ఫేర్ అధికారి విక్రమ్ కుమార్, బాబు మాల కార్పొరేషన్, ఎస్. మునస్వామి డివిఎంసీ సభ్యుడు, శంకర్ మాదిగ డివిఎంసీ సభ్యుడు, డీఎంసీ సభ్యులు వి. రాజకుమార్, వరలక్ష్మి, శేషాద్రి,ధనశేఖర్ దివిఎంసీ సభ్యుడు లోకేష్ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వి. ధనమధరం ఎన్‌డీఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్, మేరీ ఎస్సీ, ఎస్టీ నాయకుడు, నాగరాజు ఎస్సీ, ఎస్టీ నాయకుడు, ముని కృష్ణ మాజీ డివిఎంసీ సభ్యుడు, మురుగేష్ డివిజన్ సభ్యుడు, జి. చెంగలరాయుడు ఎస్సీ, ఎస్టీ సభ్యుడు, పార్థసారథి ఎస్సీ, ఎస్టీ నాయకుడు, బాబు ఎస్సీ, ఎస్టీ నాయకుడు వివిధ సంఘ నాయకులు,ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి కార్యాలయము, వి.కోట

రె.క.నెం.10/2026 తేది:06.02.2026

### బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా వి.కోట గ్రామపంచాయతీకి చెందిన ప్రతిఫలములు నిచ్చు వనరులు మఆర్కెట్లు యందు రుసుములు వసూలు చేసుకొను హక్కును ఒక్క సంవత్సరమునకు అనగా తేదీ: 01.04.2026 నుండి 31.03.2027 వరకు బహిరంగ వేలము తేదీ: 16.02.2026 ఉదయం 11 గంటలకు, వి.కోట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణములో వేలము నిర్వహించబడును. సదరు వేలమును శ్రీ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, పలమనేరు వారి ఆధ్వర్యంలో మరియు శ్రీమతి పి.ఎన్.లక్ష్మి సర్పంచ్ వి.కోట గ్రామపంచాయతీ వారి అధ్యక్షతన జరుపబడును. వేలంలో పాల్గొనదలచిన వారు వి.కోట గ్రామపంచాయతీ వారి వేలపు నిబంధనలకు లోబడి వేలమునందు పాల్గొనవచ్చును.

**2026-27 సంవత్సరమునకు వేలము నిర్వహించు గుత్తలు వివరములు:**

| వ. నెం. | గుత్తల వివరములు | చెల్లించవలసిన మొత్తము | సాల్వెన్సీ సర్టిఫికెట్ రూపాయలు | సాల్వెన్సీ లేని వారు చెల్లించవలసిన డిపాజిట్టు రూపాయలు |
|---|---|---|---|---|
| 1 | వారపు కూరగాయలు సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు | 2,00,000/- | 5,00,000/- | 4,00,000/- |
| 2 | దినసరి కూరగాయలు సంత మార్కెట్లో రుసుము వసూలు చేసుకొను హక్కు | 2,00,000/- | 5,00,000/- | 4,00,000/- |
| 3 | ప్రైవేట్ బస్టాండు రుసుము వసూలు చేసుకొను హక్కు | 2,00,000/- | 5,00,000/- | 4,00,000/- |
| 4 | వారపు పశువుల మార్కెట్లో రుసుము వసూలు చేసుకొను హక్కు | 1,00,000/- | 3,00,000/- | 2,00,000/- |
| 5 | గొర్రెలు, మేకలు సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు | 1,00,000/- | 3,00,000/- | 2,00,000/- |
| 6 | కమ్యూనిటీ లేట్రిన్లు | 1,00,000/- | 3,00,000/- | 2,00,000/- |
| 7 | జంతువధశాలలో రుసుము వసూలు చేసుకొను హక్కు | 2,000/- | - | - |
| 8 | పాతసామాన్లు | 1,000/- | - | - |
| 9 | పాత దిన పత్రికలు | 1,000/- | - | - |

**షరతులు:**
1. వేలములో పాల్గొనువారు గ్రామపంచాయతికి ఎటువంటి పన్నులు మరియు పన్నులేతరములు బకాయిలు ఉండరాదు.
2. వేలములో పాల్గొనువారు గ్రామపంచాయతిచే నిర్దేశించిన డిపాజిట్లు చెల్లించి వేలములో పాల్గొన వలెను. మరియు సదరు మొత్తము వి.కోట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి తీసిన డిమాండు/ డ్రాఫ్టు బ్యాంకర్స్ చెక్కుగానీ, పంచాయతి కార్యదర్శి వి.కోట వారి పేరిట మాత్రమే సమర్పించవలయును. మరియు నగదు రూపంలో కూడా డిపాజిట్లు స్వీకరించబడును.
3. హెచ్చు పాటదారుడు వేలము ముగిసిన వెంటనే డిపాజిట్టు మొత్తము మినహా, మిగిలిన మొత్తములో సగభాగము వెంటనే చెల్లించవలెను. మిగిలిన మొత్తము 7 దినములలోగా చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు గడువు లోపల చెల్లించని యెడల మీరు కట్టిన డిపాజిట్టు మొత్తము దండుగ క్రింద పంచాయతికి జమ చేసి, తదుపరి మరు వేలము నిర్వహించుటకు చర్యలు గైకొనబడును. మరు వేలములో గ్రామపంచాయతికి నష్టము వాటిల్లిన సదరు నష్టమునకు మొదటి హెచ్చు పాటదారుడే బాధ్యత వహించవలెను.
4. వేలములో డిపాజిట్టుదారు మాత్రమే పాల్గొనవలెను. ఇతరులు లోనికి అనుమతించబడరు.
5. హెచ్చుపాటదారుడు హెచ్చుపాట మొత్తమునకు అదనముగా 3 శాతము స్టాంపు డ్యూటి చెల్లించవలెను.
6. 1994వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టములోని విభాగము 2, 107, 115, 117, 60(3)ల లోని నిబంధనలను అతిక్రమించిన వారిపై కోర్టులో దావా దాఖలు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.
7. వేలము జరిపించుటకు, నిలుపుదల చేయుటకు, వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.
8. ఈ వేలమునకు సంబంధించి పూర్తి వివరములు తెలుసుకొనగోరు వారు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

శ్రీ కె.రామచంద్ర, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, పలమనేరు
శ్రీ ఎ.భాస్కర్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వి.కోట
శ్రీమతి పి.యన్.లక్ష్మీ, సర్పంచ్, వి.కోట గ్రామపంచాయతి
శ్రీ యస్.నరేష్, E/O పంచాయతీ కార్యదర్శి, వి.కోట గ్రామపంచాయతి

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచే బడ్జెట్

**నిరుద్యోగులు, సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహదం**

**మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యతనిచ్చింది**

**ఏపీ వార్షిక బడ్జెట్‌పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హర్షం**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతను కొనియాడిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్.., రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహదం చేసేవిధంగా ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయ పడ్డారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ, ముఖ్యంగా మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి, రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి కేటాయింపులతో సామాన్యుల అవసరాలను తీర్చేలా రూపొందించబడిందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సమర్థతకు నిలువుటద్దంలా నిలిచిందని, సీఎం కృషిని కొనియాడారు. ఏపీ. సీఎం. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో శనివారం ఏపీ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను, కూటమి ప్రభుత్వం రూ.3,32,205 కోట్ల 3వ వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సమావేశాల్లో స్వయంగా పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ భారీ వార్షిక బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానానికి ఈ బడ్జెట్ మరో కీలక ఘట్టాన్ని ఆవిష్కృతం చేయనుందని చెప్పారు. సామాన్యుడి రవాణా సౌకర్యాలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగాలకు పెద్దపీట వేసిందని చెప్పారు. కాలుష్య నివారణ కోసం 11 నగరాల్లో 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ను ప్రవేశపెట్టేందుకు ఈ ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. గృహ నిర్మాణ రంగానికి రూ. 6,357 కోట్లు కేటాయించి, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుంద న్నారు. గత జూన్ నుంచి ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, వచ్చే ఏడాదిలో మరో 6 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంద న్నారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పీవీటీజీ వర్గాలకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఆర్థిక భద్రతకు విద్యుత్ రంగమే ప్రాణాధారమని పేర్కొంటూ, ఇంధన శాఖకు రూ.13,934 కోట్లు కేటాయింపులు చేసి, ఈ వార్షిక ఆర్థిక బడ్జెట్ వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పకనే చెప్పిందన్నారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం ఏకంగా రూ.11వేల కోట్లు విడుదల చేసి 22.5 లక్షల మంది రైతులకు అండగా నిలిచిందని..అదే సమయంలో ఆక్వా సబ్సిడీ కింద రూ.890 కోట్లు కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిరూపించింద న్నారు. మొత్తంగా మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పష్టం చేశారు.

# ఏపీకి పూర్వ వైభవం దిశగా బడ్జెట్

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత పాలకుల అసమర్థ, అపసవ్య విధానాలతో చిన్నాభిన్నమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విజన్, పెట్టుబడుల సాధనలో మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా ఏపీ పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పా రు. శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏపీ బ్రాండ్ తిరిగి సాధిస్తూ పూర్వ వైభవాన్ని సాధించేలా, అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేలా ఉందని చిత్తూరు ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ పథకాలకు పూర్తి స్థాయిలో కేటాయింపులు చేపట్టారన్నారు. జలవనరుల శాఖకు అధికంగా నిధులు, అన్నదాత సుఖీభవకు నిధులు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు భారీగా కేటాయింపులు చేపట్టడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. చిత్తూరు జిల్లాలో హార్టికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్‌లో అన్ని శాఖలకు కేటాయింపులు ఉన్నాయని చెప్పారు.

## శేషాచల లింగేశ్వరస్వామివారి ఆలయంలో

# మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం కందులవారిపల్లిలోని శ్రీ శేషాచల లింగేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం 3 గంటలకు కలశ స్థాపన, గణపతి, నవగ్రహ, రుద్ర దుర్గ హోమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4.30 నుండి 5.30 గంటల వరకు శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ ఉమామహేశ్వర స్వామివారికి అభిషేకం జరుగనుంది. ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు శ్రీ శేషాచల లింగేశ్వరస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు శ్రీ శేషాచల లింగేశ్వరస్వామి వారికి, శ్రీ నందీశ్వరస్వామివారికి అభిషేకం చేస్తారు. రాత్రి 7 నుండి 12 గంటల వరకు హరికథ, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 16న తెల్లవారుజామున 12.10 నుండి ఉదయం 4 గంటల వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఆ తరువాత ఉదయం 9.30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తారు.

## శివం టు శివం రోడ్డు ప్రారంభించిన మంత్రి ఆనం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి అర్ధనారీశ్వరుని ఆలయం వరకు నిర్మించిన వద్ద రూ.20కోట్లతో నూతనంగా నిర్మాణం అయిన శివం టు శివం రోడ్డు మార్గాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి మంత్రి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యను అధిరోహించడానికి శ్రీకాళ హస్తీశ్వర స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అనువుగా 20 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన శివం టు శివం రోడ్డును ఈరోజు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఇందుకు నిదర్శనమే నేడు శ్రీకాళహస్తిలో శివం టు శివం రోడ్డు నిర్మాణాన్ని త్వరితన చేపట్టి ప్రజలకు అందుబాటులో తేవడం హర్షించదగ్గ విషయమన్నారు. రెండు రోజులు ముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకాళహస్తి దేవస్థానం మనసంతానమైన గిరి ప్రదర్శన రోడ్డును వర్చువల్ విధానంతో ప్రారం భించారని. ఈ శివం టు శివం రోడ్డు డివైడర్ మధ్యలో శ్రీకాళహస్తి ప్రతిష్టను పెంపొందించే చుట్టు పక్కల ఉన్న దేవాలయంలో ప్రతిబింబా లను ప్రదర్శించే విధంగా శివాలయాలు విగ్రహాలను ఏర్పాటు చేసి ఈ రహదారి మొత్తం భక్తి పార వశ్యంతో విరాజిల్లేటట్లు రహదారి నిర్మాణం పూర్తిస్థాయి చేపట్టే విధంగా కార్యాచరణ చేపట్టను నామని తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు నిర్మాణానికి 42.5 కోట్లు ఎస్టిమేట్ వేయగా తమ కూటమి ప్రభుత్వంలో ఈ రోడ్డు నిర్మాణం రూ.20కోట్లతో పూర్తి చేస్తు న్నామన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వా నికి ఉన్న వ్యత్యాసం ఇదేనన్నారు. 40.5 కోట్ల రూపాయలు వ్యయంతో అప్పటి వైకాప ప్రభుత్వం ఈ రహదారి ఏర్పాటు చేయదలిస్తే, తమ ప్రభుత్వం 20 కోట్ల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం చూస్తే గత ప్రభుత్వం ఏవిధంగా ప్రజల సొమ్మును స్వాహా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## నారా లోకేష్‌ని కలసిన

# నగరి ఎమ్మెల్యే గాలి భాను దంపతులు



**నగరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్ర వారం రాత్రి రాష్ట్ర మంత్రి లోకేష్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో నగరి ఎమ్మెల్యే దంపతులు, వారి అబ్బాయి పాల్గొన్నా రు. మంత్రి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, సతీమణి శిరీషతో ఆప్యాయం గా మాట్లాడారు. మంగళగిరి చేనేత పట్టుచీరను శిరీష అందించారు. సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. నగరి నియోజకవర్గానికి సంబంధించి ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# రాష్ట్రంలో పెట్రేగిపోతున్న మెడికల్ మాఫియా... సర్దుకు పోతున్న ప్రభుత్వం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజు రోజుకి పెట్రేగిపోతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యం లో శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అసమర్థ పాలన వలన వైద్య ఆరోగ్యశాఖ పూర్తిగా నిర్వీర్యమై పోతున్నదని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ ఆస్తులను ప్రైవేటుపరం చేయదానికి పూనుకుంట నసప్పటికి కూటమి ప్రభుత్వం సర్దుకు పోతుందని ఈ చర్యలను ఏమాత్రం సహించ బోమని, అన్నారు. ఇందులో భాగంగా వెలుతురు ఉన్న సమయంలో సంపదను సృష్టించుకోవాలని అందని కడకి దోచుకో, దాచుకో అన్న సందంగా నకిలీ మందులను విచ్చలవిడిగా తయారు అవుతున్నా యని, ఒకటి అర స్పెల్లింగ్ మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ మందుల కంపెనీలపై చర్యలు శూన్యమని, షాపులపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ సరిగా లేకపోవడం తో అడిగే వాడు లేదు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను చూస్తూ ఊరుకోమని మెడికల్ మాఫియాపై నకిలీ మందుల దందాలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆందోళనలు ఉధృతం చేస్తామని అవసరమైన నేపథ్యంలో ప్రత్యక్ష దాడులకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు అశోక్ శ్రీహరి చెల్లయ్య, ఆనంద్, రమణయ్య, కోటయ్య, ఖాసిం పాల్గొన్నారు.

# హంస, శుక వాహనాలపై శ్రీకాళహస్తీశ్వరుడు, అమ్మవారు విహారం

## శేష- యాళి వాహనాలపై ఊరేగింపు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శనివారం నాల్గవ తిరునాళ్ళు నాగరాత్రి వైభవంగా జరిగింది. పూర్వం క్షీరసాగర మథనం సమయంలో వాసుకిని కవ్వంగా చేసుకోని దేవతలు క్షీరసాగర మథనం చేసినప్పుడు వాసుకీ నుంచి వచ్చిన హాలాహలాన్ని మహాదేవుడు స్వీకరించారు. తన వల్లే తన స్వామిని ఈ స్థితి అని బాధ పడుతున్న వాసుకీ మహాదేవుడు దక్షిణ కైలాసమునందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో నాగ రాత్రిని నిర్వహిస్తారని అనుగ్రహించారు. మహాదేవుడు సాక్షాత్తు నాగభూషణుడు కావును ఇక్కడ జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాగులకు ప్రత్యేక స్థానం కల్పించబడినది. నాగరాత్రి నాడు ఆలయం నందు జరిగే ఉత్సవ విశేషాలు. నాగ రాత్రి ఉదయం బంగారు హంస వాహనంపై విశేష అలంకరణలో శ్రీ సోమ స్కందమూర్తి, శుక (చిలుక) వాహనంపై విశేష అలంకరణలో శ్రీ జ్ఞానప్రసూనాంబిక దేవి పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు.







# చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో శ్రీ కల్యాణ వేంకన్న

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు.

**చంద్రప్రభ వాహనం – సకలతాపహరం...** చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రప్రభ వాహనం పై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగు తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది. వాహనసేవలో ఆలయ ప్రత్యేకాధికారి, సిపిఆర్వో డా.టి.రవి, డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరిం టెండెంట్ రమేష్, కంకణభట్టర్ బాలాజీ రంగా చార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.











# ఘనంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి జన్మదిన వేడుకలు

## మా నాన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సేవా దృక్పథమే నాకు స్ఫూర్తి- గెహిని రెడ్డి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్విమ్స్ ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, వికలాంగులు నడవలేని స్థితిలో ఉన్న రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను అందజేశారు.ప్రాణం విలువ – రక్షణ అవసరం" అనే సందేశంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారుల భద్రత ప్రాముఖ్యతను వివరిస్తూ స్విమ్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు పలువురికి హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు. డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ "నా కుమార్తె గెహిని రెడ్డి జన్మదినాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.





ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే నిజమైన వేడుక అని పేర్కొన్నారు.తన కుమార్తె పుట్టినరోజున ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులకు ఆశీస్సులు అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా తోటివారికి సహాయపడటం, ముఖ్యంగా రోగుల అవసరాలను తీర్చడం నాకు ఎంతో సంతృప్తినిస్తోందని కుమారి గెహిని రెడ్డి అన్నారు. స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ మాట్లాడుతూ సాధారణంగా పుట్టిన రోజులను ఆడంబరంగా జరుపుకోవడం చూస్తుంటాం. కానీ, డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి స్విమ్స్ ఆసుపత్రిని వేదికగా చేసుకుని రోగుల అవసరాలను గుర్తించడం చాలా గొప్ప విషయం. రవాణా శాఖ అధికారి మురళిమోహన్ మాట్లాడుతూ పుట్టినరోజు అంటే పార్టీలు, విందులు మాత్రమే కాదు.. సామాజిక బాధ్యత అని గెహిని రెడ్డి నిరూపించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయం. ఇది ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుంది. తిరుపతి టౌన్ డీఎస్పీ భక్తవత్సలం మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజల రక్షణ కోసం పాటుపడుతుంది. ఒక ప్రజా ప్రతినిధి కుమార్తెగా గెహిని రెడ్డి హెల్మెట్ పంపిణీని ఎంచుకోవడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంది. అలాగే ఆసుపత్రికి వీల్ చైర్స్ అందించడం రోగులకు గొప్ప ఊరట అని అన్నారు. స్విమ్స్ అధికారులు సిబ్బంది ఈ చొరవను అభినందిస్తూ, చైర్మన్ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్, స్విమ్స్ ఉద్యోగ సంఘాలు నేతలు, ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు, అభిమానులు పాల్గొని గెహిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెన్షనర్లకు ఉచిత మెడికల్ క్యాంపు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక నరసింహ తీర్థం రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల అసోసియేషన్ భవనం నందు లయన్స్ క్లబ్ఆఫ్ తిరుపతి శ్రీనివాస ఆధ్వర్యంలోమెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు సుమారు 500మందికి పైగా పెన్షనర్లు హాజర య్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఆర్మాల్ కృష్ణ ప్రసాద్,జెపి.డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జయప్రసాద్ విచ్చేసి రిటైర్డ్ఉద్యోగులకు దంతవైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం హెల్త్ చెకప్ నిర్వహించి పేషెంట్ల సందేహాలను నివృత్తి చేశారు. ఆర్మాల్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతి నిధులు జగన్నాథం, శాంతి ఈశ్వర్‌రెడ్డి, రఘు, శేషాద్రి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్.శంకర్, కార్యదర్శి వెంకటేశం,మునికృష్ణ,గోపాల్,చింతకాయల కృష్ణయ్య పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి స్కిమ్స్ క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి గ్రామ సమీపంలో గల శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్‌సైన్సెస్ కళాశాలలో శనివారం క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. రాచగున్నేరి లో ఉన్న ప్రముఖ పరిశ్రమ కాన్టోస్ స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో కాన్టోస్ స్టీల్ సంస్థకు చెందిన హెచ్.ఆర్ బృందం విద్యార్థుల ప్రతిభను పరీక్షించి, అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.




## చంద్రగిరి రైల్వే స్టేషన్లో సమస్యలు పరిష్కరించండి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి రైల్వే స్టేషన్ పలు సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కరించాలంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డికి, చంద్రగిరి మండల బిజెపి నాయకులు నరేష్‌కుమార్‌నాయుడు పార్టీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. చంద్రగిరి రైల్వేస్టేషన్లో కుక్కల బెడద ఎక్కువైందని దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చంద్రగిరి రైల్వే స్టేషన్‌కు పలు రాష్ట్రాల నుంచి భక్తులు తిరుమలకు వెళ్లేందుకు వస్తారని, శ్రీనివాస మంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని అక్కడి నుంచి శ్రీవారి మెట్టు మార్గం గుండా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తారన్నారు. టీటీడీ అధికారులు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## రెయిన్బో స్కూల్‌లో సైంటిఫిక్ టెంపర్ డెవలప్మెంట్ కార్యక్రమం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రెయిన్బో పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైంటిఫిక్ టెంపర్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జెవివి స్టేట్‌కన్వీనర్ బాలబాయన్న హాజరై "సైంటిఫిక్ మ్యాజిక్" కాన్సెప్ట్ ద్వారా విద్యార్థులకు వివిధ కెమికల్ రియాక్షన్స్, ఫిజిక్స్ కాన్సెప్ట్‌ను విద్యార్థులకు ప్రదర్శన ద్వారా వివరించారు. శాస్త్రాన్ని ఆధారంగా చేసు కుని సాధారణ ప్రజలను ఎలామోసం చేస్తారో వివరించి, అలాంటి ఘటనలను మహత్యంగా కాకుండా శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని సూచించారు. స్కూల్ కరెస్పాండెంట్ అత్తా ఉల్లాఖాన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, యువతను శాస్త్రీయంగా, సాంకేతికంగా బలపరిస్తేనే ఉజ్వల భారతదేశాన్ని నిర్మిం చగలమన్నారు.




## డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డ్ అందుకున్న డాక్టర్ మయూరి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణానికి చెందిన సామాజికవేత్త, సేవా దృక్పధుడు శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్, జీవన్‌దాన్ ఆర్గాన్ డోనార్ డాక్టర్ బండి శ్యామసుందర రావు (మయూరిశ్యామ్ యాదవ్) డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డ్‌ను సాధించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ పార్లమెంట్ సభ్యులు వేణుగోపాలచారి, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ బింగి నరేందర్ గౌడ్ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ సింగర్ లిరిక్ రైటర్ భోలే షావలి, ప్లే బ్యాక్ సింగర్ ప్రవీణ్ కుమార్, నిర్మాత విజయ్ చిత్ర ఈ-పేపర్ ఎడిటర్ గుర్రపు విజయ్ కుమార్‌లు అతిథులుగా పాల్గొన్నారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ డైమండ్ వరల్డ్ రికార్డ్ ప్రెసిడెంట్ యస్ కె విల్సన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేదానికి ఈ అవార్డ్ స్ఫూర్తిని ఇస్తుందని మయూరి శ్యామ్ తెలిపారు.



## సమస్యలకు తావు లేకుండా యూరియాను పంపిణీ చేస్తాం : ఏఓ

### సూర్య కథనానికి స్పందన



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** షరతులతో కూడిన యూరియా.. రైతులకు పరేషాన్.. అన్న శీర్షిక సూర్య పత్రికలో ప్రచురించడం విధితమే. ఈశీర్షికపై మండల వ్యవసాయ అధికారి సుహార్‌లత స్పందించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పెనుమూరు మండలంలో రబీపంట కాలంలో మండలంలోని పంటల విస్తీర్ణం అనుస రించి అక్టోబర్ 2025 నుండి యూరియా పంపిణీలో రైతు భరోసా కేంద్రాలలో గాని ప్రైవేట్ డీలర్లలో, సొసైటీ పిఏసిఎస్ పెనుమూరు వద్ద ఎటువంటి సమస్యలకు దారివ్వకుండా పంపిణీ జరిగేలా పర్యవేక్షణ చేయుచున్నాను. పిఏసిఎస్ పెనుమూరు వారికి 1-10-2025 నుండి 13-02-2026 వరకు 54 మెట్రిక్ టన్ల (1200 బ్యాగులు) యూరియా అందించడం జరిగినది.. సింగల్ విండో చైర్మన్ శ్రీనివాసులు ఆరోపించిన విధంగా మండలంలో ఎక్కడ సమస్య తలెపెట్టే విధంగా యూరియా పంపిణీలో రైతుల వద్ద నుండి ఎటువంటి ఫిర్యాదులు నాదృష్టికి రాలేదని మీకు విన్నవించుచున్నాను. మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో, ప్రైవేట్ డీలర్ల దగ్గర పూర్తిస్థాయిలో పర్యవేక్షణలో ఎటువంటి సమస్యలకు తావు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో యూరియాను పంపిణీ చేయు విధంగా చర్యలు చేపడతానని ఆమె తెలిపారు. అలాగే యూరియా పంపిణీలో ఎటువంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలతో చేపడతామని ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు.

## స్టేట్ టూ బూత్ వరకు ప్రతి సమాచారం క్షణాల్లో అందించేది మై టిడిపి యాప్

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అధ్యక్షతన మై టిడిపి యాప్ పోస్టర్లను ఆవిష్కరించారు. మండలపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాలతో మై టిడిపి యాప్ పోస్టర్లు ఆవిష్కరించి మై టిడిపి యాప్ వల్ల ఉపయోగాలను తెలియజేశారు అలాగే ఈ మై టిడిపి యాప్ స్టేట్ టూ బూత్ ప్రతి సమాచారం లీడర్ టు కేడర్ క్షణాల్లో మీకు మై టిడిపి అఫ్ అందిస్తుందని తెలియజేశారు. అలాగే ప్రతి క్లస్టర్ ఇంచార్జి బూత్ ఇంచార్జి మై టిడిపి యాప్ గ్రామాల్లో టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు టిడిపి సీనియర్ నాయకుడు బాలాజీ నాయుడు, జలంధర్ నాయుడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుగు పూర్ణిమ బాబు మండల కార్యదర్శి వెంకటచలం నియోజకవర్గం ఎస్సీసెల్ కార్యదర్శి కుమార్, మండలయువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, వల్ల దేవరాజు నాయుడు, జైచంద్ర, గజేంద్ర, సూరి రెడ్డి, రామి రెడ్డి, గల్లా రాజ్ కుమార్, వినోద్, కేయం రవి, నరసింహారెడ్డి, చిన్నబా రాజు, వేణుగోపాల్ శెట్టి, ఉదయ్, నాయకులు పాల్గొన్నారు.



## ఆప్తులకు అండగా ఆనంద నిలయం

### ఆనంద నిలయం ట్రస్ట్ సేవలను అభినందించిన జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్



**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:** అనాధలకు ఆనందనిలయ ఆశ్రమం భరోసా అని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు. శనివారం గంగాధర నెల్లూరు మండలం పెద్ద మిట్టపల్లి ఎస్టీ కాలనీలో ఆనంద నిలయ ఆశ్రమ వ్యవస్థాపకులు కృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ కార్యక్రమంలో పాల్గొని ఎస్టి కాలనీ వాసులకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఆనంద నిలయ ఆశ్రమం ప్రతి శనివారం అనాధలకు ఆప్తులకు ప్రజలకు సేవా కార్యక్రమంతో ముందుకు వెళుతుందని ఆనందనిలయ వ్యవస్థాపకులు కృష్ణమ్మను అభినందించారు. బడుగు బలహీన వర్గ లకు ఆనంద నిలయం ద్వారా ధ్యానం యోగ, సేవ కార్యక్రమాలు ఉచితంగా నేర్పించడం గొప్ప విషయమన్నారు. ఆనందం ట్రస్ట్ ద్వారా బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సేవలు తో ముందుకుసాగాలని దానికి తమ సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, త్యాగరాజురెడ్డి, దామోదర్ రెడ్డి, పట్టాభి రెడ్డి, రఘునాథం రెడ్డి, ధ్యానం మాస్టర్ సుజాత పాల్గొన్నారు.

## ఇది చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్.. ప్రజా బడ్జెట్

### బడ్జెట్ పైన స్పందించిన చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇది చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్ అని చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు, 2026-27 బడ్జెట్‌ని కొనియాడారు. శనివారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా 3 లక్షల 32వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టి భారత దేశంలోనే ఒక సంచలమైన బడ్జెట్ అని చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు బడ్జెట్ ని కొనియాడారు. ముఖ్యంగా గత సంవత్సరం గత వార్షిక బడ్జెట్ 292,000 కోట్ల రూపాయలకి ప్రవేశపెడితే ఈసారి 3లక్షల 32వేల కోట్ల రూపాయలు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టడం జరిగింది. అందులో సూపర్ సిక్స్ పథకానికి అగ్రపీఠం వేస్తూ ఎన్నికల హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకానికి కూడా పెద్ద ఎత్తున కేటాయించడం పట్ల నాయకులు సంతోషం, ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తల్లికి వందనం, డొక్కా సీతమ్మ పథకం, అదేవిధంగా పాఠశాల విద్యకు, వైద్య ఆరోగ్యశాఖకి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖకు ఎప్పుడు లేని విధంగా 11118 కోట్ల రూపాయల కేటాయించి వ్యవసాయ రంగానికి పెద్దపీటవేసి రైతుల పక్షపాతి ప్రభుత్వంగా నిలబడిందన్నారు. సాంఘికసంక్షేమం, బీసీసంక్షేమం ,మైనారిటీ సంక్షేమం, గిరిజన సంక్షేమం కోసం భారతదేశంలో ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా బడ్జెట్ కేటాయించిందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు !చేతల ప్రభుత్వమని నిరూపించారు! అదేవిధంగా శాంతి భద్రతలను కాపాడడం కోసం పోలీసులకు 3000 వాహనాలు కేటాయించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయటం, అదే విధంగా డిజిటల్ అరెస్టులను, ఆన్లైన్ మోసాలు అరికట్టడం కోసం ప్రతి జిల్లాకి సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు, పోలీస్ అకాడమీ ఏర్పాటు చేయడానికి 94 ఎకరాల ప్రభుత్వ భూమి, తొలి దశలో 15 కోట్ల రూపాయలు నిధులు కూడా కేటాయించి పోలీసు శాఖకి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజల శాంతి భద్రతలను ధనమాన ప్రాణాలు రక్షించడమే మన ప్రభుత్వం ప్రధాని ధ్యేయంగా బడ్జెట్ ఉందని అన్నారు. అదేవిధంగా బడ్జెట్ పైన అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంత పెద్ద రాష్ట్రం, ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా సాహసోపేతమైన బడ్జెట్ ని కేటాయించినందుకు చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి యువత కార్యదర్శి యువరాజు నాయుడు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శుక్రవారం రాత్రి ప్రభుత్వం విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వారి నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. ప్రజల్లో నిత్యం ఉండి, ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.



## ఛలో విజయవాడను జయప్రదం చేయండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శనివారం చిత్తూరు యుటిఎఫ్ కార్యాలయంలో విజయవాడ పోస్టర్ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, 29 శాతం మధ్యంతర మృతి (ఐఆర్) ప్రకటన చేయాలని,ఉద్యోగుల, పెన్షనర్ల బకాయి చెల్లింపులకు రూట్‌మ్యాప్ ప్రకటించాలని, హెల్త్‌కార్డు మెడికల్ రీయంబర్స్మెంట్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని,సిపిఎస్ రద్దు చేయాలి, మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ఫిబ్రవరి 17 మంగళవారం రోజున యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో రణభేరి 2 పేరుతో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నేడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి గత సంవత్సరంతో పోలిస్తే తక్కువ నిధులు కేటాయించారని, పిఆర్సి ప్రస్తావన లేకపోవడం బాధాకరమని నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, ప్రధాన కార్యదర్శి ఎన్ మణిగండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు కే సదాశివరెడ్డి, సహాధ్యక్షులు ఎస్ రెహానా బేగం, డి.ఏకాంబరం, రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్ నాయుడు, జిల్లా కార్యదర్శులు పంటపల్లి సురేష్, ఎం పార్థసారథి, ఆడిట్ కమిటీ సభ్యులు సాధన కుమార్, నాయకులు వాసుదేవ పిళ్లై, దేవరాజుల నాయుడు, అరుణ్ కుమార్, ముని కృష్ణా రెడ్డి, మహేష్, చిరంజీవి, మేడా సురేష్, భాను ప్రకాష్, రేవతి,పద్మావతి, లీలావతి, సురేష్ బాబు, సుబ్రహ్మణ్యం, కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.




## పలు విద్యాసంస్థలను సందర్శించిన డీఈఓ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** బాలికల ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్‌ను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస స్థాయిని సమీక్షించారు. ప్రార్థన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే అలవాటు ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రేరణాత్మక సందేశం అందించారు. అనంతరం ఉపాధ్యాయులతో 10వ తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్‌పై సమగ్రచర్చ నిర్వహించారు. విద్యార్థుల పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి, లోపాలను గుర్తించి మెరుగైన ఫలితాల సాధనకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. గవర్నమెంట్ హైస్కూల్, పలమనేరును సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై మంచి ఫలితాల కోసం అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. డిఈఓతో పాటు జిల్లా సైన్స్ అధికారి మోహన్ సింగ్, మండల విద్యాశాఖ అధికారులు పి లీలారాణి, సి.బాలసుందరం, ప్రధానోపాధ్యాయులు సుజాత, గవర్నమెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంషీర్ స్టాఫ్, సిఆర్ఎంటిలు ఎంఈఓ ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.



## పిఆర్సీ, ఐఆర్ ఊసే ఎత్తని బడ్జెట్

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి పే రివిజన్ కమిషన్ నియామకం అమలు మరియు మధ్యంతర భృతి గురించి ఎటువంటి కేటాయింపులు చేయకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వైఎస్ఆర్సిపి ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్.సోమచంద్ర రెడ్డి విమర్శించారు. ఇప్పటికే పిఆర్సి గడువు కాలం పూర్తయి 2 సంవత్సరాల 8 నెలలు కావస్తుందని అయినా పిఆర్సి కమిటీ నియమించకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం నియమించిన పే రివిజన్ కమిషన్ను రద్దుచేసి కొత్త కమిటీ వేయకపోవడంతో పిఆర్సి మరింత ఆలస్యం అవుతుందన్నారు. కనీసం ఐఆర్ ప్రకటిస్తారంటే ఆ ఊసే లేదన్నారు. బడ్జెట్లో ఏ ఏ రంగాలకు ఎంత కేటాయిస్తారో తెలిపిన ఆర్థిక మంత్రి ఇప్పటికే బకాయిలను విడుదల చేసిన 1100 కోట్లు ప్రస్తావించడమేంటని ప్రశ్నించారు. గతంలో నిర్మాణాలు చేపట్టి ఆగిపోయిన పనులు అలానే ఉన్నాయన్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని బడ్జెట్ తుది కేటాయింపుల్లో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆకాంక్షలు మేరకు రాష్ట్ర బడ్జెట్ : రెడ్డి వారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఆకాంక్షల మేరకు అభివృద్ధి సంక్షేమానికి సమపాళ్లలో పెద్దపీట వేస్తూ కూటమిప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజన్ 2047 లక్ష్యంగా పనిచేసే ప్రజల ఆకాంక్ష మేరకే సంక్షేమ బడ్జెట్ ఇది అని తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం- భవిష్యత్‌కు ఒక బ్లూ ప్రింట్గా రాష్ట్ర బడ్జెట్ ఉంది. ప్రజల జీవితాలలో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉంది. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా, వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయితీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయం. వ్యవసాయ అనుబంధరంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. సాగు నీటి ప్రాజెక్టులకు ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224 కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4వేలకోట్లు అధికంగా కేటాయించారు. గతఏడాది బడ్జెట్లో ఇళ్ల నిర్మాణానికి రూ.2వేలకోట్లుకేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357కోట్లు కేటాయించారు. సంక్షేమానికి గత ఏడాది రూ.41,726కోట్లు కేటాయించగా, ఈఏడాది రూ.53,190కోట్లు కేటాయించారు. పాఠశాలవిద్యకు రూ.32,308 కోట్లు కేటాయించారు. మౌలిక వసతుల కల్పనకు రూ.1500 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,567 కోట్లు, నైపుణ్యావృద్ధికి రూ.1,232 కోట్లు కేటాయించడమైంది. పంచాయితీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కింద రూ.11 వేల కోట్లు, ఆక్వా సబ్సిడీగా రూ.890 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుంది.



## సిద్దేశ్వరస్వామి సేవలో చెవిరెడ్డి దంపతులు

### సిద్ధేశ్వర స్వామికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పణ

**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏటా మహా శివరాత్రికి తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి తలకోన శ్రీ సిద్ధేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. చిన్నగొట్టిగల్లు మండలం భాకరపేట, యర్రావారి పాలెం మండలం యర్రవారి పాలెం, నెరబైలు గ్రామాల్లో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైన బాణాసంచాలు కాల్చి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులకు ఘనస్వాగతం పలికారు. నెరబైలు గ్రామంలో మహిళలు హారతి పల్లాలు పట్టి హారతులు తీసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగ నాయకులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సామకోటి సహదేవ రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెమ్మ చెంగల్ రెడ్డి, మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ రేవతి రెడ్డెప్ప రెడ్డి, నెరబైలు సర్పంచ్‌లు దేవేంద్ర, రమేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాబీ, వైఎస్సార్సీపీ నాయకులు బాలాజీ నాయుడు, హరినాథ రెడ్డి, సాకిరి భోపాల్, విజయ్, దేవప్రసాద్, గురుశంకర్, సాధిక్ పాల్గొన్నారు.



## బడ్జెట్‌తో ప్రజల మనస్సు గెలిచిన కూటమి ప్రభుత్వం :ఎంపీపీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవ త్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్పందనలు వ్యక్తమవుతున్నాయి. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ పేదలు, బడుగు-బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థులు, మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేకూర్చేలా ఉందని గుడిపాల మండల పరిషత్ అధ్యక్షుడు గోళ్ళ హరిప్రసాద్ చౌదరి తెలిపారు. బడ్జెట్‌లో తల్లికి వందనం, మహిళా-శిశు సంక్షేమం, విద్య, స్కాలర్‌షిప్స్, మధ్యాహ్న భోజన పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుందన్నారు. చదువుకునే పిల్లలకు అండగా నిలిచేలా చేసిన కేటాయింపులు గ్రామీణ ప్రాంత ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌తో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనస్సును గెలుచుకుందని, పేదలు-మధ్య తరగతి కుటుంబాల సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగుతోందని హరిప్రసాద్ చౌదరి తెలిపారు. ప్రజల నుంచి హర్షాతిరేక స్పందన వస్తోందన్నారు.



## రాష్ట్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక పురోగతికి బాటలు

### రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం


**తిరుపతి, మేజర్‌న్యూస్:** గత పాలకుల ఆర్థిక అరాచకాలకు కుదేలై అప్పుల ఊబుల్లో చిక్కుకున్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం పునర్నిర్మాణం చేయడానికి కూటమి ప్రభుత్వం 2026- 27 వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టి అందరి మన్ననలను అందుకునిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. విజన్ 2047 లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రజల జీవితాలలో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా, వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయితీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చిందని రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయమని రుద్రకోటి సదాశివం అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ అని కేవలం మాటలకు పరిమితం కాకుండా ప్రగతికి ఏర్పాటు చేసిన బడ్జెట్ అని ఆయన తెలియజేశారు.



# సూర్యప్రభవాహనంపై శ్రీసూర్యనారాయణస్వామి అభయం



పరవశించిన భక్త జనం
ఫిబ్రవరి 15న రథోత్సవం





**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం 8 గంటలకు ఆదిత్య మండలం సూర్యప్రభ వాహనంపై ఖడ్గం, గద, విల్లు ధరించి శ్రీ సూర్యరాయణస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**ఆయురారోగ్యప్రాప్తి :** సూర్యుడు సకల రోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 15న రథోత్సవం**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన ఆదివారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 6.30 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 7.45 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి ఉత్స వాలు సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామికి పట్టు వస్త్రాలు ను రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఎమ్మె ల్యే బొజ్జల సుధీర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు ఆలయ ఈవో బాపిరెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సమర్పిం చారు. మహాశివరాత్రి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్థానిక ప్రజా ప్రతినిధులు. ఆలయ పరిసరాలలో ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి స్వామిని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనంకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, మేళతాళాలు మధ్య ఆలయ ప్రధాన ద్వారం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు, సిబ్బంది, మంత్రి ఆనంకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు, దర్శనానంతరం వేద పండితులు నుంచి వేద ఆశీర్వచనం అందుకున్న మంత్రి ఆనం, మహా శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కిక్కిరిసిన శ్రీకాళహస్తి ఆలయ ప్రాంగణం మంత్రి ఆనంతో పాటు పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఆలయ ఈవో బాపిరెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కల్యాణ వేంకన్న స్నపన తిరుమంజనం





**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు శనివారం స్నపన తిరుమంజనం (పవిత్ర స్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ శ్రీ బాలాజి రంగాచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభందములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున తామర పూలు, రోజా, తామర గింజలు, వివిధ రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసీ తదితర ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామి కనువిందు







**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వరస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని రైల్వే స్టేషన్ సమీపంలో వెలసి ఉన్న గంగా పార్వతి సామెత త్రినేత్ర సంభూతుడైన నాగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి అంగ రంగ వైభవముగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా స్థానికంగా ఉన్న చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం ఆవరణంలోని నాగుల పుట్ట వద్దకు వెళ్లి అక్కడనుండి పుట్ట మట్టిని ఆలయ చైర్మన్ తాడిపర్తి ఆదినారాయణ రెడ్డి దంపతులు చేతులు మీదుగా మేళతాళాలతో ఆలయం లోనికి తీసుకు వచ్చి కలిశా స్థాపనలు చేసి పూజలు ప్రారంభించారు,ఆలయ ప్రధాన అర్చకులు సునీల్ కుమార్ శర్మ సారథ్యంలో పూజలు నిర్వహిస్తున్నారు, అలాగే ధ్వజారోహణ పూజలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్ రెడ్డి, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ ఏ జి కిషోర్ , అలవల శ్రీనివాసులు , ఇఒ మమతా ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బొల్లినేని రాజగోపాల్ నాయుడు మృతి బాధాకరం: ఎమ్మెల్యే

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండల టీడీపీ సీనియర్ నాయకులు బొల్లినేని రాజగోపాల్‌నాయుడు మృతి బాధాకరమని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి శనివారం చిన్నగొట్టిగల్లు మండలం, బొల్లినేనివారిపల్లి గ్రామా నికి చెందిన బొల్లినేని రాజగోపాల్ నాయుడు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజగోపాల్ నాయుడు మృతి టీడీపీ పార్టీకి తీరని లోటన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాళ్లబూదుగూరు పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్లబూదుగూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్ మరియు వార్డు సభ్యులు వారి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాళ్లబూదుగూరు గ్రామంలో ముగ్గుల పోటీని దాతల సహాయముతో బహుమతు లను ప్రధానం చేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి కడ అడ్వైజరి కమిటీ మెంబర్ ఎం.సుగుణమ్మ, రాళ్లబూదు గూరు క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మణి, రెస్కో డైరెక్టర్ బసవరాజు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు పీజీ జయరాజ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ బి ఎం కుమార్, కో క్లస్టర్ ఇంచార్జ్ వాజిత్, పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య, నాయకులు రామప్ప,మురళి, గోపినాథ్, ఆర్ ఎన్ వేణు, జి దిలీప్ కుమార్, సంజయ్, మణి ఆచారి,రమేష్, సురేష్,ఎం ఆర్ నారాయణ, ఆనంద్,పరమశివ, చిన్నన్న్యయ్య,నటరాజు పాల్గొన్నారు. ముగ్గుల పోటీ నందు మొదటి బహుమతి శైలజ, రెండవ బహుమతి అమ్ములు, మూడవ బహుమతి ప్రేమ, నాలుగవ బహుమతి బి ఏం సురేష్ కుమార్, ఐదో బహుమతి పూజ, ప్రత్యేక బహుమతులు కృష్ణవేణి, యామినిలకు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.



## కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే బడ్జెట్

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ భవిష్యత్తు ఒక బ్లూ ప్రింట్ లా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బడ్జెట్ ఉంది.ఇది గణాంకాల పుస్తకం కాదు. కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పా చేసిన బడ్జెట్ ఇది అని మాజీ శాసన మండలి సభ్యులు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టడం ప్రజల ఆశల కు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగింది అన్నారు.ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉంది.బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖామంత్రి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూ లేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయం. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వా నికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలబడడం జరిగింది. ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224 కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357 కోట్లు,సంక్షేమానికి గత ఏడాది రూ.41,726 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.53,190 కోట్లు కేటాయించడం జరిగింది. అన్నివర్గాల సమగ్ర సంక్షేమానికి పునాది వేసేలా నిధులు కేటాయించారు.



## రాష్ట్ర బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత హర్షనీయం : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్ర బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయమని కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఏపీ వార్షిక బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధికంగా కేటాయింపు లు చేయడం హర్షణీయమన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.23 వేల 363 కోట్ల కేటాయించడం శుభ పరిణామం అన్నారు. తల్లికి వందనం పథకానికి రూ.9668 కోట్ల కేటాయించడం అభినందనీ యమన్నారు. స్కాలర్ షిప్‌లు, ఉన్నతవిద్య, సమగ్ర శిక్షణ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మనబడి-మన భవిష్యత్తుకు రూ.1500 కోట్లు కేటా యించి బడులను అభివృద్ధి చేయాలని మంత్రి నారా లోకేష్ అడుగు లు ముందుకు వేశారన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు అభివృద్ధి చెందేలా బడ్జెట్ లో విద్యాశాఖకు కేటాయింపులు పెంచడం జరిగిందన్నారు. మంత్రి నారా లోకేష్ పట్టుదల , కృషి ఫలితంగానే విద్యాశాఖకు అధిక నిధులు కేటాయింపు సాధ్యమైందని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని చెప్పారు. రైతును రాజు గా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించారన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో పెద్దపీట వేసింద న్నారు. సాగునీటి ప్రాజె క్టులకు రూ.9960 కోట్లు, అన్నదాత సుఖీ భవ పథకానికి రూ. 6600 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ రూపొందించి సమర్థంగా అమలు చేస్తోన్నది రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రైతుల కోసం ప్రత్యేక ప్రాజెక్టును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రూ.3.32 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి 5 కోట్ల ప్రజలు అండగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.



## ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి**

**రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల అవినీతి అక్రమాలను అరికట్టాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ డిమాండ్**

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ పలమనేరులో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ పీజీ విద్యార్థుల విద్యా హక్కులను దెబ్బతీస్తూ, ఉన్నత విద్యా వ్యవస్థను బలహీనపరుస్తున్న జీవో నెంబర్ 77ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ( ఏఐఎస్ఎఫ్ )గా డిమాండ్ చేస్తున్నాం. ఈ జీవో అమలుతో పీజీ విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, విద్యా ప్రమాణాలు పడిపోయే ప్రమాదం నెలకొంది. ఇప్పటికే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, సిబ్బంది లోటుతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇలాంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతు న్నాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో సంవత్స రాలుగా ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. బోధనా సిబ్బంది లేకపోవడం వల్ల పీజీ విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందలేకపోతున్నారు. పరిశోధన కార్యక్రమాలు నిలిచిపోతున్నాయి. విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ దెబ్బతింటోంది. అదేవిధంగా, ప్రైవేట్ యూనివర్సిటీలలో జరుగుతున్న అవినీతి, అధిక ఫీజుల వసూళ్లు, అక్రమ ప్రవేశాలు వంటి అంశాలను ప్రభుత్వం కఠినంగా అరికట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని నిరోధించకపోతే సామాన్య, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారు తుంది. ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేసి, సరిపడ నిధులు కేటాయించి, మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా విద్యా వ్యవస్థను కాపాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సమీర్, జగన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై చర్చించిన పలమనేరు పరిరక్షణ సమితి పీపీఎస్ కార్యవర్గ సమావేశం

**పలమనేరు మేజర్‌న్యూస్:**

స్థానిక ఎన్‌జీఓ హోమ్ నందు గల పి.పి.ఎస్ కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు టి.ఎల్. నరసింహులు ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో సభ్యులు పలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టా లని ప్రభుత్వ శాఖలను డిమాండ్ చేశారు. పలమనేరు బజారు వీధితో పాటు పాలు రోడ్ల లో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవు తున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అదేవిధంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు విషయంలో పలమనేరు ప్రాంత ప్రజల మనోభావాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాలని సమితి డిమాండ్ చేసింది. పలమనేరు ప్రాంతంలో స్టేషన్ ఏర్పాటు చేయా లని, దీనిపై ప్రజా మద్దతుతో నిరంతర పోరాటం కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల నుండి అక్రమంగా డెలివరీ ఛార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై కార్యదర్శి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణ విచారణ జరిపి వినియోగదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గంగవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొత్త బస్ స్టాప్ ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారుల వద్ద ప్రాతినిధ్యం వహించాలని కమిటీ సభ్యుడు వీరభద్ర గౌడ్ సూచించారు. సముద్రపల్లి ఎస్.టి కాలనీలో నివసిస్తున్న అంగవైకల్యం అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఇప్పటికే కొంత తోడ్పాటు అందించిన నేపథ్యంలోఈ దఫా కమిటీ సభ్యుడు,దాత రాఘవయ్య సహకారంతో వీల్‌చైర్ అందజేయాలని సమావేశం నిర్ణయించింది.పలమనేరు పట్టణంలో మటన్, చికెన్ ధరలు అధికంగా పెంచడం, అపరిశుభ్ర పరిస్థితుల్లో విక్రయాలు జరగడం పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆటో వాలాలు ఛార్జీలు అసహజంగా వసూలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఆటోలో ధరల బోర్డులు, మీటర్ల వ్యవస్థ అమలు చేయాలని రవాణా శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. పట్టణంలో చెత్త ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా పౌరులు తమ ఇల్లు లాగా పరిశుభ్రంగా ఉంచుకోవడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, పొన్నుడి, సన్నీరాజు, విజయకుమార్, సాంబయ్య, రెడ్డప్ప, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బైరెడ్డిపల్లి మండలంలో ఉపాధ్యాయుని ఆవేదన

## విద్యా వ్యవస్థలో పెరుగుతున్న కేంద్రీకరణపై తీవ్ర విమర్శలు
## "పాఠశాలలు బోధన కేంద్రాలా?.. లేక ఆదేశాల అమలు కార్యాలయాలా?

**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు విద్యా వ్యవస్థలో పెరుగుతున్న కేంద్రీకరణపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ స్థాయిలో పని చేసే ప్రధానోపాధ్యాయులు,ఎంఈవోలు, డివైఈవోలు, డీఈవోలు వరకు స్వతంత్ర నిర్ణయాధికారం లేకుండా వ్యవస్థ నడుస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫీల్డ్‌లో పరిస్థితి ఇదేనా?లోకల్ హాలిడే ప్రకటించాలన్నా,రెండవ శనివారం సెలవు అమలు చేయాలన్నా,వర్షాలు, అధిక వేడి, ఆరోగ్య సమస్యలు ఉన్నా,అత్యవసర పరిస్థితులు వచ్చిన ప్రధానోపాధ్యాయుడికి నిర్ణయాధికారం ఎంఈవోకు ,డివైఈవోకు డీఈవోకు లేదు, ఆర్డీజే స్థాయిలో కూడా స్వతంత్ర నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని ఆవేదన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఫీల్డ్‌లో బాధ్యత మాపై ఉంది,కానీ అధికారం ఎక్కడో ఉంది" అంటూ తీవ్రంగా స్పందించారు. పాఠశాలలు 'ఎమర్జెన్సీ మోడ్' ప్రతి చిన్న విషయానికి అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి.ప్రతి పనికి ఆన్‌లైన్ నివేదిక.అకస్మాత్తుగా వచ్చే ఆదేశాలు.తక్షణ అమలు చేయాల్సిన ఒత్తిడి, దీంతో బోధనపై దృష్టి తగ్గిపోతోందని, పేపర్ వర్క్ పెరిగిపోయిందని, ఉపాధ్యాయుల్లో భయం పెరుగుతోందని పేర్కొన్నారు.గురువు బోధించేవాడు నుంచి డేటా అప్లోడ్ చేసే ఉద్యోగిగా మారుతున్నాడు" అనివ్యాఖ్యానించరు పరిపాలనలో మార్పు --- సమన్వయలోపం?గతంలో బాధ్యత మరియు అధికారం ఒకే స్థాయిలో ఉండేవని, ఇప్పుడు బాధ్యత కిందికి, అధికారం పైకి వెళ్లిపోవడంతో సమన్వయం తగ్గుతోందని చెప్పారు.దీంతో వ్యవస్థ యాంత్రికంగా మారిపోతోందని, విశ్వాసం తగ్గుతోందని పేర్కొన్నారు.కోరుతున్న మార్పులు,ఫీల్డ్ అధికారులకు పరిమిత స్వతంత్ర నిర్ణయాధికారం,స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాల స్వేచ్ఛ,నివేదికల కంటే బోధనకు ప్రాధాన్యం,అనుమానాల కంటే విశ్వాసంతో పరిపాలన, ఉండాలని తెలియజేశారు.చివరి హెచ్చరిక?విద్యా వ్యవస్థ నియంత్రణతో కాదు --- నమ్మకంతో నడుస్తుంది.ఆదేశాలు ఎక్కువైతే క్రమశిక్షణ కాదు, భయం పెరుగుతుంది.గురువు స్వేచ్ఛే విద్యార్థి అభ్యాసానికి పునాది" అని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు ఈ అంశంపై స్పందించి, ఫీల్డ్ స్థాయి అధికారులకు తగిన స్వేచ్ఛ కల్పించాలని ఆయన మండల ఉపాధ్యాయుల తరఫున కోరుతున్నారు. ఈ విషయంపై చిత్తూరు జిల్లా డివైఈవో ఇంద్రాణి గారిని వివరణ కోరగా పరీక్షలు దగ్గర వస్తున్న కారణం చేత అదనపు క్లాసులు తీసుకో మన్నామే తప్ప సెలవులు తీసుకోవద్దని చెప్పలేదని వివరణ ఇవ్వడం జరిగినది.



## నేడు కోట సోమేశ్వర స్వామి ఆలయంలో
# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**కోట మేజర్ న్యూస్** కోట పట్టణంలోని ప్రసిద్ధ ప్రాచీన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి పర్వదినానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. పండుగను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు.శనివారం సాయంత్రం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గాది విజయభాస్కర్, ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజ్ గురుకుల్ మరియు ఇతర భక్తులు పాల్గొన్నారు.

**రేపటి పూజా కార్యక్రమాల వివరాలు:**

మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఈ క్రింది విధంగా నిర్వహించనున్నారు.ఉదయం 5:00 గం.లకు: ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి దంపతులచే విశేష 'రుద్రాభిషేకం'తో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభం. ఉదయం 6:00 - 9:00 గం.ల వరకు: భక్తులచే 'సామూహిక పాలాభిషేకం'. ఉదయం 9:30 - మ. 12:00 గం.ల వరకు: స్వామి వారి దర్శనం, అర్చనలు. మధ్యాహ్నం 12:00 గం.లకు: ఆలయం వద్ద 'అన్నదాన కార్యక్రమం'. సాయంత్రం 5:30 గం.లకు: ఆలయ శిఖర దీపోత్సవం. సాయంత్రం 6:30 గం.లకు: స్వామి వారి పల్లకి సేవ.రాత్రి 7:00 గం.ల నుండి: భక్తులకు తీర్థ ప్రసాద వితరణ.రాత్రి 11:30 గం.లకు: మహాశివరాత్రి పర్వదినాన అత్యంత విశేషమైన 'లింగోద్భవ కాల అభిషేకం'తో కార్యక్రమాలు ముగుస్తాయి.ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ సోమేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి భక్తులను కోరారు.

## భక్తుల కొంగు బంగారం..
# ఆధ్యాత్మిక ఆలయం

### అణువణువు శివమయం
### గౌరీ సమేత భూపతేశ్వర స్వామి ఆలయం
### వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు





**చిట్టమూరు మేజర్ న్యూస్** ప్రశాంతత,ప్రాచీన చరిత్ర వారసత్వానికి ప్రతీకగా భక్తుల కొంగు బంగారమై ఆధ్యాత్మిక కేంద్రంగా,అణువణువు శివమయంతో విరాజుల్లుతూ దేవదేవుడు గౌరీ సమేత భూపతేశ్వర స్వామిగా కొలువైన చిట్టమూరు మండలంలోని యాకశిరి తిప్ప పరమ పావన పుణ్యక్షేత్రంగా విరాజల్లుతోంది. ప్రాచీన చరిత్రకు అద్దం పట్టేలా చెక్కు చెదరని ఆధారాలతో నిర్మితమై, ఆశ్చర్యం గొలిపేలా కోనేరు నిర్మాణాలు, రాతి కట్టడాల ఆనవాళ్లు ఆలయానికి తలమానికంగా నేటికీ దర్శనమిస్తాయి. ప్రశాంతమైన ప్రదేశాలు,చల్లటి గాలి, పకృతి అందాల సాక్ష్యాత్కారంతో కనువిందు చేసేలా నిర్మితమైన కోటిలింగాలు వరుసలో సాంప్రదాయ పూజలందుకుంటున్న దేవదేవుడి ప్రసిద్ధ క్షేత్రంగా పేరుకెక్కింది. మానసిక ప్రశాంతత,ఆత్మవిశ్వాసాన్ని అందించే శక్తి కేంద్రగా సైతం పేరుగాంచింది. మహర్షులు నడయాడిన మహిమాన్విత సదాశివుడి క్షేత్రాన్ని దర్శిస్తే సమస్త దోషాలు తొలగి,సకల శుభాలు కలుగుతాయని ప్రసిద్ధి చెందింది.మహాభారత కాలం నాటి ఘట్టాలకు యాకసిరి తిప్ప సాక్ష్యంగా నేటికీ చెక్కుచెదరని ఆధారాలతో దర్శనమిస్తోంది.

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వైభవంగా ఉత్సవాలు**

ఏటా శివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.ఈ సంవత్సరం మహాశివరాత్రి వేడుకలను ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.15వ తేదీ పంచామృతాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన,నూతన కళ్యాణ మండపం ప్రారంభం, అనంతరం గోపూజ, నిర్వహించనున్నారు.సాయంత్రం నాయుడుపేట మండలం జువ్వలపాళెం నుండి గౌరీ సమేత భూపతేశ్వర స్వామి ఉత్సవాలకు నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు.అనంతరం స్వామి, అమ్మవార్ల కళ్యాణం,పూలంగి సేవ, 16న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి.శివరాత్రి ఉత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపిన ఆలయ కమిటీ నిర్వాహకులు, నాయుడుపేట నుండి ఏకశిర తిప్పకు ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్టు కూడా తెలిపారు. ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించలన్నారు.





# నేడు మహా శివరాత్రికి చెవిరెడ్డి సారె సమర్పణ..

- 4 మండలాలు.. 20 శైవాలయాలకు..
- సారె సమర్పణ చేయనున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- అన్ని శైవాలయాలను దర్శించనున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పర్వదినాన తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ శైవాలయాలకు ప్రతి ఏటా సారె సమర్పణ చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు అన్ని శైవ క్షేత్రాలను దర్శించుకుని సారె సమర్పణ చేయనున్నారు. నాలుగు మండలాల్లో 20 శైవాలయాలకు సారె సమర్పణ చేస్తారు. ముందుగా ఎర్రవారిపాళెం మండలం తలకోని శ్రీ సిద్ధేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి దర్శించుకుంటారు. అనంతరం ఉదయం 8 గంటలకు చంద్రగిరి మండలం శేషాపురంలోని శ్రీ శేషాచల లింగేశ్వరస్వామి ఆలయం, ఉదయం 8.30 గంటలకు శ్రీ పుట్టాలమ్మ ఆలయం, ఉదయం 9.00 గంటలకు శ్రీ నాగాలమ్మ ఆలయం,ఉదయం 9.30 గంటలకు మల్లయ్యపల్లిలోని శ్రీమల్లీశ్వర స్వామి దేవాలయం, ఉదయం 10 గంటలకు - తొండవాడ వద్దనున్న శ్రీ అగస్తీశ్వరస్వామి ఆలయంను సందర్శించి సారెను సమర్పిస్తారు. అలాగే తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పైడిపల్లికి ఉదయం 10.30 గంటలకు, ఉదయం 11 గంటలకు సి.గొల్లపల్లి నీలకంఠేశ్వర స్వామి ఆలయం, ఉదయం 11.30 గంటలకు చగురువాడ స్వర్ణముఖి పరమేశ్వర ఆలయం, మధ్యాహ్నం12 గంటలకు దుర్గసముద్రంలోని శ్రీ వల్మీకేశ్వర స్వామి ఆలయం. మధ్యాహ్నం 12.30 గంటలకు అడపారెడ్డిపల్లిలోని శివగిరి క్షేత్రంకు చేరుకుంటారు. అక్కడ భోజనం చేసి మధ్యాహ్నం 1.30 గంటలకు రామచంద్రాపురం మండలం సి.రామాపురంలోని బ్రహ్మర్షి సద్గురు ఆశ్రమంకు వెళతారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు గంగిరెడ్డిపల్లి బ్రహ్మం గారి ఆలయం, మధ్యాహ్నం 2.30 గంటలకు రాయలచెరువు కట్ట వద్దనున్న భవానీ జలకంఠేశ్వర ఆలయం, సాయంత్రం 3 గంటలకు అనుపల్లి జన్మస్థల పరమేశ్వర ఆలయం, సాయంత్రం 3.30 గటలకు బొప్పరాజుపల్లి జలకంఠేశ్వరస్వామి ఆలయం, సాయంత్రం 4.30 గంటలకు యోగిమల్లవరం పరాశరేశ్వర ఆలయం, సాయంత్రం 5 గంటలకు అవిలాలలోని శ్రీకపిలేశ్వర స్వామి ఆలయం, సాయంత్రం 5.30 గంటలకు సాయినగర్, సాయంత్రం 6గంటలకు మంగళం శివాలయంకు వెళ్లి సారె సమర్పణ చేస్తారు. ఈ సారె సమర్పణలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి స్థానిక నేతలు హాజరవుతారు.